# ఆదరిస్తే.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

- కారు గుర్తుకు మద్దతునిచ్చి సహకరించాలి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పాన్‌గల్, నవం బర్ 25:ఉమ్మడి పాలనలో అభివృద్ధికి నోచుకోని కొల్లాపూర్ నియో జకవ ర్గాన్ని సీఎం కేసీఆర్ సహాకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని మరో సారి ప్రజలు కారు గుర్తుకు ఓటేసి తనను ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శని వారం మండల కేంద్రంతో పాటు కది రేపాడు, శాగాపూర్, శాగా పూర్ తండా, చిక్కేపల్లి, జమ్మాపూర్, బహుదూర్‌గూడెం, కొత్తపేట, దావూ ఖాన్‌పల్లి, మాధవ రావుపల్లిలో ఇంటింటి ప్రచారం చేసి కారుగుర్తుకు ఓటేయాలని అభ్యర్థిం చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలం గాణలోని అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండి పని చేస్తుందన్నారు. ఎన్నికల సమ యంలో ఓట్ల కోసం వచ్చే టూరిస్టులు కాంగ్రెస్, బీజే పీ నాయకులని, వారిని నమ్మితే నట్టేట మునగడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ గ్యారెం టీలను ఇస్తున్నదని, వాటిని పట్టించుకోవద్దని సూచించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తొమ్మిదేండ్లలో 60 ఏండ్ల అభివృద్ధి చేసి చూపించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. మరో సారి అధికారంలోకి వస్తే పేదలకు రూ.400కే గ్యాస్ సిలిం డర్, పింఛన్‌ను రూ.5వేలకు, రైతుబంధును ఐదేండ్లలో రూ.16వేలకు పెంచుతామని స్పష్టం చేశారు. ప్రజలు అడిగిన పనులన్నీ చేసి చూపించానని, ఇంకా గ్రామాల్లో మిగిలిపో యిన అవసర మైన పనులు తన దృష్టికి తెస్తే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలోని రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణపనులు ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పడి వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. కురుమ యాదవులకు మాదాసి సర్టిఫికెట్లు అందేవిధంగా చర్యలు చేప డతామని తెలిపారు. అనంతరం చిక్కేపల్లిలో వివిధ పార్టీలకు చెందిన 20మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ కురుమ విజయ్, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ వెంకటయ్య నాయుడు, సర్పంచులు మౌనిక, చెన్నమ్మ, బాల స్వామి, రాజేశ్వరమ్మ, నాగేశ్, మాజీ సర్పంచ్ నరసింహ, ఉపసర్పంచ్ లలిత, ఎంపీటీసీ సుబ్బయ్య యాదవ్, మాజీ జెడ్పీటీసీ రాంమ్మూర్తి నాయుడు, సింగిల్ విండో వైస్ చైర్మన్ బాలయ్య, బీఆర్‌ఎస్ నాయకులు చంద్రశేఖర్‌నాయక్, రఘుప తి నాయుడు, జ్యోతీనం దన్‌రెడ్డి, నాగరాజు, తిరుపతయ్య నాయుడు, ధనుంజయ్‌రెడ్డి, సుధాకర్‌యాదవ్, వెంకట్రా ములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నంబావి మండలం బెక్కెం గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

## అభివృద్ధి చూసి బీఆర్‌ఎస్‌లోకి వలసలు

చిన్నంబావి, నవం బర్ 25: అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, పలు వురు యువ కులు బీఆర్‌ఎస్ పార్టీ లో చేరారు. మండలంలోని బెక్కెం గ్రామానికి చెందిన 300మంది కార్యకర్తలు బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత బి ధారసింగ్, ఉమ్మడి మండల వ్యవ హారాల ఇన్‌చార్జి గోవింద్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాజు రెడ్డి, బుక్క విష్ణు, జుర్రు రామకృష్ణ, కురుమూర్తి, తేజ బోయ్య కాశీం, శివుడు, జుర్రు చంద్రయ్య, బోయ శ్రీరాములు, కురుమూర్తి, కురువ మద్దిలేటి, కొండన్న, రజాక్ వెంకటయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఆగమైతం

- నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు



పెంట్లవెల్లిలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు

పెంట్లవెల్లి, నవం బర్ 25: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆగమైతమని, పదేండ్లు అభివృద్ధిలో వెనుక బడిపో తాయని నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. శని వారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో సమా వేశమయ్యారు. నియో జకవ ర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రస్తుత ఎమ్మెల్యే బీరం హర్షవర్ధ న్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చుకుం దామన్నారు. గతంలో ఎమ్మెల్యేగా,మంత్రిగా పనిచేసి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు 19 ఏండ్లుగా అధికారంలో ఉండి కూడా కొల్లాపూర్ నియో జకవర్గాన్ని అభివృద్ధి చేయలేక పోయిన జూపల్లికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుదామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజా ప్రతిని ధులు తదితరులు ఉన్నారు.

## గులాబీ పార్టీని ఆదరిద్దాం



పెద్దకొత్తపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు

పెద్దకొత్తపల్లి, నవం బర్ 25: మండల పరిధిలోని సాతాపూర్ వెన్నచర్ల, పెద్దకొత్తపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే బీరం గెలుపు కోసం జోరుగా బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీరం చేపట్టిన అభివృద్ధి చూసి గ్రామాల్లో స్వచ్ఛందంగా ఇతర పార్టీల కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరు తున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే బీరం అభివృద్ధి పనులు చేశారన్నారు. మరింత అభివృద్ధి చేసేందుకు గ్రామాల్లో కార్యకర్తలు అత్య ధిక మెజార్టీని కారు గుర్తుకు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ బి.నాగరాజు వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర మేశ్వర్, మాజీ సర్పంచ్ పవ న్‌కుమార్ శర్మ ఉన్నారు.

## అభివృద్ధి కోసం బీరంను ఆదరించండి



వీపనగండ్లలో ప్రచారం చేస్తున్న కరుణాకర్ రెడ్డి బృందం

వీపన గండ్ల, నవం బర్25: కొల్లాపూర్ ప్రాంతం అభివృద్ధే లక్ష్యంగా సేవలందిస్తున్న బీరం హర్షవర్ధన్ రెడ్డిని గెలిపిం చుకుం దామని బీఆర్‌ఎస్ మండలా ధ్యక్షుడు సత్యనా రాయణ కోరారు. కార్యకర్తలు ప్రతి గ్రామంలో చురుగ్గా పని చేయాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యాని ఫెస్టోను ప్రజల దృష్టికి తీసుక పోవాలని కోరారు. గ్రామాల వారీగా ఎమ్మెల్యే బీరం చేపట్టిన అభివృద్ధి కార్యక్ర మాలను వివ రిం చాలని, ప్రతి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎద్దుల సురేం దర్ రెడ్డి, కరు ణాకర్ రెడ్డి, సర్ధార్, ఎత్తం బాల స్వామి, శేఖర్, మహేశ్ పాల్గొన్నారు.

## చింతకుంటలో కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లోకి..

పాన్‌గల్, నవంబర్ 25: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీకి చెందిన పలు వురు శని వారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరు తున్నారని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చింతకుంటకు చెందిన మాజీసర్పంచ్ కృష్ణయాదవ్, శ్రీని వాస్‌నాయుడు, మాజీ విద్యాకమిటీ చైర్మన్ బాలయ్య, నాయకులు చిన్నకోటయ్యతో పాటు 30మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి హర్షవర్ధ న్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అదేవిధంగా చిక్కేపల్లిలో 20మంది కాంగ్రెస్ కార్యకర్తలు చేరారు. వారికి ఎమెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు.

## కొల్లాపూర్ అభివృద్ధి బీరానికే సాధ్యం

- పట్టణంలో ఇంటింటి ప్రచారంలో కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు



కొల్లాపూర్ 18వ వార్డులో ప్రచారం చేస్తున్న వార్డు కౌన్సిలర్ కర్నె అలివేలువాసు

కొల్లాపూర్, నవంబర్ 25: కొల్లాపూర్ మున్సిపాలిటీని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధ న్‌రెడ్డి అన్ని రంగాల్లోనూ,అభివృద్ధి చేశారని,మరింత అభివృద్ధి జరు గాలంటే బీఆర్‌ఎస్ అభ్యర్థి 'బీరం,కే సాధ్యమని పట్ట ణంలో పలు వురు కౌన్సిలర్లు పేర్కొన్నారు. పట్టణంలో ఒకటో వార్డులో పసుల సుజాత, 18వ వార్డులో కౌన్సిలర్ కర్నె అలివేల వాసు,14వ వార్డులో చిట్టెమ్మ ర మే ష్, 15వవార్డు సత్యంయాదవ్, 2వ వార్డులో బడా అనితార మేశ్‌యాదవ్, 3వ వార్డులో పార్టీనా యకులు కుమ్మరిశేఖర్, పస్పుల రామకృష్ణ, ఎం,నర్సింహ, గోపా ల్‌యాదవ్, సూర్య ప్రకాశ్, 4వ వార్డులో కౌన్సిలర్ పస్పుల కృష్ణ, 5వవార్డులో పేపర్ పాష, 6వ వార్డులో కట్టాశ్రీను, రామ సుబ్బారెడ్డి, రాఘవేం దర్, 7వ వార్డులో ఎల్‌ఐసీ కురుమయ్య, 8వ వార్డులో మున్సిపల్ కోఆప్షన్‌స భ్యుడు బండల వెంకట స్వామి, 9వ వార్డులో గోపాలమల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆహ్మద్‌ఘోరీ, 10వ వార్డులో ఎల్ ఐసీ పాష, 11వ వార్డులో కౌన్సిలర్ బోరెల్లి కరు ణమ హేశ్, 12వ వార్డులో హైమావతి ఎల్లాగౌడ్, 13వ వార్డులో శ్రీని వాస్ గౌడ్, 16వ వార్డులో వెంకట స్వామి గౌడ్, 17వ వార్డు కౌన్సిలర్ కృష్ణమూర్తి, 19వవార్డులో పార్టీ ఇన్‌చార్జి కిర ణ్‌కు మార్‌శెట్టి, 20వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిచారి పార్టీ శ్రేణులతో కలిసి బీరంని కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. మున్సిపా లిటీలో సీసీరోడ్లు, మురికి కాల్వలు, పార్కులు, ప్రధాన రహదారుల వెంట డివైడర్లు, సర్కిళ్లు సుందరీకరణ పనులు జరిగా యని చెప్పారు. పట్టణంలో 5వ వార్డులో శ్మశాన వాటికకు స్థలం లేకపోతే సొంత నిధులను జమ చేసి రైతు వద్ద నుంచి మూడు ఎకరాలు స్థలాన్ని ఎమ్మెల్యే బీరం కొను గోలు చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు. మరింత అభివృద్ధి జరగాలంటే బీరంను గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థిం చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ జాఫర్, నాయకులు పరశురాం గౌడ్, కాడం శ్రీను వాసులు, అర్జున్, కలర్ మహేశ్ పాల్గొన్నారు.

## బీరానికి ఘన స్వాగతం

- పూలతో స్వాగతం.. గ్రామాల్లో జనం హారతులు

కోడేరు, నవం బర్ 25: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బీరం హర్షవర్ధ న్‌రెడ్డి గెలు పుకోసం నాయకులు కార్యకర్తలు నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం గెలుపే ధ్యేయంగా కొనసా గుతున్నది. ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తుండగా ప్రజలు పూలతో ఘన స్వాగతం పలుకుతూ హార తులు పడుతున్నారు. కోడేరు, కోడేరు గుట్ట, వడ్డెరకాలనీ, తీగలపల్లి, జనుంలపల్లి, ఖానాపూర్, ఎత్తం, బాడుగదిన్నె, జనుంపల్లి ,తీగలపల్లి నర్సాయపల్లి, కొండ్రావుపల్లిలో శని వారం ఉదయం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి తాలూకా నాయకులు పవ న్‌కు మార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిం చారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కోడేరు వడ్డెర కాల నీలో మహి ళలు పూలతో ఘన స్వాగతం పలికారు. మంగళహారతులను పట్టి కారు గుర్తుకు ఓటేసి, బీరం హర్షవర్ధ న్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిం చుకుంటామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, కోడేరు సర్పంచు వెంకటస్వామి, ఎంపీటీసీ గడ్డం నరసింహ, విండో డైరెక్టర్ దూరెడ్డి నరసింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో పలువురి చేరికలు..**

కోడేరుకు చెందిన పలు వురు కాంగ్రెస్ కార్యకర్తలు శని వారం బీఆర్‌ఎస్ సీని యర్ నాయకులు యాదవ జాగృతి సేన మండల గౌరవ అధ్యక్షుడు బద్దుల శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలుచ కప్పి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో టైలర్ ఆంజనేయులు, సాయికుమార్, శ్రీకాంత్, సత్య నారాయణ, పొడేండ్ల కురుమయ్య, మెకానిక్ శివ, ఎద్దుల రాంబాబు, నర్సయ్య, తిరుపతయ్య, వెంకటయ్య, సుధాకర్‌తో పాటు మరో 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ నేత రఘువర్ధన్‌రెడ్డి